## శ్రీవైష్ణవ సేవాసంఘం రజతోత్సవ వేడుకలు

మాట్లాడుతున్న రామకృష్ణమాచార్య

సత్తుపల్లి, జూన్ 8: రాష్ట్ర శ్రీవైష్ణవ సేవాసంఘం 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లో జూలై 20వ తేదీన రజతోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర శ్రీవైష్ణవ సేవాసంఘం కార్యవర్గ సభ్యుడు, ఖమ్మం జిల్లా వైష్ణవ సేవాసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నల్లాన్‌చక్రవర్తుల రామకృష్ణమాచార్యులు తెలిపారు. శనివారం ఆయన సత్తుపల్లిలో మాట్లాడుతూ ఈ రజతోత్సవ వేడుకలకు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్‌స్వామి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రామచంద్రజీయర్‌స్వామి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథులుగా హాజరవుతారన్నారు. ఈ వేడుకల్లో ప్రతి ఏడాది పదోతరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీవైష్ణవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉత్తమ స్థానాలు సాధించిన విద్యార్థులు రాష్ట్ర సేవాసంఘానికి కానీ, జిల్లా సేవాసంఘానికి కానీ విద్యార్థుల మార్కుల మెమోను, తల్లిదండ్రుల వివరాలను తెలపాలని సూచించారు. అదేవిధంగా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా ఆర్థికసాయం అందజేయనున్నట్లు తెలిపారు.

## జమలాపురం ఆలయంలో ప్రత్యేక పూజలు

స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలో భక్తులు

ఎర్రుపాలెం, జూన్ 8: జమలాపురం శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామునే అర్చకులు స్వామివారికి పంచామృతాలతో సర్వాంగాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామివారికి పట్టువస్త్రాలు ధరింపచేసి ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనం కల్పించారు. కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు, ఆలయ పర్యవేక్షకులు బీ.శ్రీనివాస్, ముఖ్యఅర్చకులు విజయదేవశర్మ, సుదర్శనశాస్త్రీ, సీనియర్ అసిస్టెంట్ కే.విజయకుమారి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో రేషన్ డీలర్ మృతి

చింతకాని, జూన్ 8 : అనారోగ్యంతో రేషన్ డీలర్ మృతిచెందిన ఘటన చింతకాని గ్రామంలో శనివారం చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన రేషన్ డీలర్ కిలారు వెంకటేశ్వర్లు(65) అనారోగ్యంతో వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందాడని కుటుంబసభ్యులు తెలిపారు. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం -2 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోత్ మల్లిక** W/o : **దిలీప్‌కుమార్, వయస్సు** : 27సం||లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : గోలేతండ గ్రామం, తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి:** ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, కూసుమంచి సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్, కూసుమంచి సబ్ రిజిస్ట్రార్, తిరుమలాయపాలెం మండలం, పాతర్లపాడు రెవిన్యూ గ్రామ మిం.లే గోలేతండ గ్రామపంచాయితీ పరిధిలో గల ఇంటి నెం. 1-118 స్థల విస్తీర్ణము : 855-69= 715-45 చ||మీ|| లలో నిర్మించబడిన RCC Roof గల నిర్మాణ వైశాల్యం 328-45 చ||అ||, **డాక్యుమెంట్ నెం. 3991/2017**, AC Sheet Roof గల నిర్మాణ వైశాల్యం 319-38 చ||అ|| గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర** : బానోత్ రెడ్డి గారి భూమి, **ఉత్తరం** : బానోత్ రెడ్డి గారి ఇల్లు .నెం. 1-117, **దక్షిణము** : బానోత్ పంతులు గారి ఇల్లు నెం.1-119.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

## ప్రైవేట్ పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

కారేపల్లి, జూన్ 8: కారేపల్లిలోని జడల కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ పాఠశాలను శనివారం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనను అందించి తల్లిదండ్రుల మన్ననలు పొందాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పగడాల మంజుల, బానోత్ రామ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, అడ్డగోడ ఐలయ్య, మల్లెల నాగేశ్వరరావు, మేదరి వీరప్రతాప్, భీముడు, ధరావత్ వినోద్, వాంకుడోత్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **చింతనిప్పు కరుణాకర్ రావు** S/o : **వెంకటేశ్వర్‌రావు, వయస్సు** : 56సం||లు, నివాసం : ఇ.నెం. 1-5, ముసలిమడుగు గ్రామం, వైరా మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి:** ఖమ్మం జిల్లా, వైరా సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మం జిల్లా పరిషత్, వైరా మండల పరిషత్ ముసలిమడుగు గ్రామపంచాయితీలో చేరిన నివేశన స్థలము విస్తీర్ణము : 3,244-44 చ||గ||ల మింజుమలే దక్షిణము వైపు విస్తీర్ణము :1622-22 చ||గ||లు, ఇందుకు సరియగు 1356-38చ||మీ||, అందు గల ఇంటి నెం.1-5, గా గల గృహము యొక్క గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి నిర్మాణము వైశాల్యము చ||అ|| 3,232-0లు, మరియు ఏ.సి.సి. నిర్మాణ వైశాల్యము చ||అ|| 1243-0లు. ఫస్టుఫ్లోర్ ఏ.సి.సి. నిర్మాణ వైశాల్యము చ||అ|| 144-0లు, అట్టి గృహము యొక్క వయస్సు.30 సం||లు వార్షిక అద్దె రూ.36,000/-లు, విద్యుత్ సర్వీసు మీటరు, గ్రామ పంచాయితీ వారి నీటిపంపు యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 1836/2019**, గల స్థిరాస్తి గృహసహిత నివేశన స్థలమునకు హద్దులు **తూర్పు** : చింతనిప్పు హనుమంతరావు గారి గృహము (1-6), గోగినేని వెంకటేశ్వర్లు గారి గృహము (1-8), **దక్షిణము** : నర్వనేని సత్యనారాయణ గారి గృహము (1-35), **పడమర** : గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరము** : చింతనిప్పు కరుణాకర్‌రావు గారి స్థలము.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ధారావత్ కుమారి**, W/o : **లక్ష్మణ్, వయస్సు** : 31 సం||లు, **నివాసం** : ఇ.నెం. 11-673, మెకాలకుంట గ్రామము, కొణిజర్ల మండలము, గుబ్బగుర్తి, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం జిల్లా, వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో చేరిన ఖమ్మం జిల్లా పరిషత్, కొణిజర్ల మండల పరిషత్, మెకాలకుంట గ్రామపంచాయితీలో చేరిన గుబ్బగుర్తి గ్రామ రెవెన్యూ రికార్డుకు చెందిన మెకాలకుంట గ్రామములో గల గృహసహిత నివేశన స్థలము విస్తీర్ణము చ||గ|| 278.61లు దీనికి సరియగు చ||మీ|| 232.94లు అందుగల ఇ.నెం. 1-48 Assessment No. 48గా గల గృహము యొక్క ఆర్.సి.సి. బిల్డింగు మరియు లెట్రిన్ బాత్‌రూమ్ యొక్క నిర్మాణ వైశాల్యము చ||అ|| 662.0లు అట్టి గృహము యొక్క వయస్సు 10 సం||లు, వార్షిక అద్దె రూ. 6000/-లు విద్యుత్ సర్వీస్ మీటరు గ్రామపంచాయితీ వారి నీటి పంపు యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 1670/2024** గల స్థిరాస్తి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు**: గ్రామ పంచాయితీ రోడ్డు మరియు పాఠశాల, **పడమర** : భూక్యా సుమన్‌రావు గారి ఖాళీ స్థలము, **ఉత్తరం** : గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణం** : గుగులోతు కిషన్ గారి గృహము.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మంబ్రాంచ్-1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గద్దం శ్రీనివాస్**, S/o : **వెంకటేశ్వర్లు, వయస్సు** : 49 సం||లు, **వృత్తి** : కూలి, **నివాసం** : ఇ.నెం. 5-39, వరంగల్ క్రాస్ రోడ్, ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం జిల్లా అష్యూరెన్సుల రిజిస్ట్రార్ మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, గట్టు సింగారం గ్రామ పంచాయితీ పరిధిలోని, గట్టు సింగారం గ్రామ రెవిన్యూ క్షేత్రములోని సర్వే నెం. 6/అ, 6/ఆ1/1 మిం.లే., ప్లాటు నెం. 12, విస్తీర్ణం. 129.00 చ||గ|| లేక తత్సామన 107.86 చ||మీ||, **డాక్యుమెంట్ నెం. 1521/2024** గల అట్టి ఈ విక్రాయస్తికి సరిహద్దులు : **తూర్పు**: 24'-0'' అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర** : ఇతరుల భూమి, **ఉత్తరం** : ప్లాటు నెం. 13, **దక్షిణం** : ప్లాటు నెం. 11.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **తేజావత్ సురేష్**, S/o : **వెంకటేశ్వర్లు, వయస్సు** : 32 సం||లు, **వృత్తి** : వ్యాపారం, **నివాసం** : ఇ.నెం. 1-49, పరికలబోడు తండ గ్రామము, రఘునాథపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం జిల్లా అష్యూరెన్సుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం రెవిన్యూ మండలము, మల్లేపల్లి - చింతగుర్తి రెవిన్యూ, పరికలబోడు తండ గ్రామ పంచాయితీ పరిధిలోని, పరికలబోడు గ్రామము నందు గల R.C.C. Roof గృహము ఖాళీ స్థలయుక్తముగా గ్రామ కంఠంలో గల గ్రామ పంచాయితీ ఇ.నెం. 1-49 (Assessment No. 49) నకు చెందిన ఖాళీ స్థల విస్తీర్ణం. 246-88 చ||గ|| = 206-423 చ||మీ||, నిర్మాణ వైశాల్యము. R.C.C. Roof House (with Toilet) : 332-00 Sq.Fts., A.C. Sheet Roof House : 331-00 Sq.Fts, మరియు అందుగల సమస్త ఫిక్చర్స్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, శానిటరీ సహితముగా **డాక్యుమెంట్ నెం. 2050/2024** గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు**: తేజావత్ వాల్యా గారి గృహము, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణం** : గుగులోత్ డుడియా గారి గృహము.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

# రాజీమార్గమే రాజమార్గం

సత్తుపల్లి: మాట్లాడుతున్న నాల్గొవ జిల్లా అదనపు జడ్జి శ్రీనివాసరావు, మధిర: మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి కార్తీక్‌రెడ్డి

సత్తుపల్లి, జూన్ 8: రాజీమార్గమే రాజమార్గమని, ప్రజలు తమ కేసులను లోక్‌అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని నాల్గొవ జిల్లా అదనపు జడ్జి ఎం శ్రీనివాసరావు అన్నారు. శనివారం సత్తుపల్లి కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌తో ఆయన మాట్లాడారు. క్షణికావేశంలో చేసే చిన్నచిన్న తప్పులను లోక్‌అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల సమయం, డబ్బు ఆదా అవుతాయన్నారు. సత్తుపల్లి కోర్టు పరిధిలోని కక్షిదారులందరూ లోక్‌అదాలత్‌లో తమ కేసులు పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ లోక్‌అదాలత్ 506 కేసులు పరిష్కరించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి షేక్ మీరాఖాసీం, అదనపు జూనియర్ సివిల్ జడ్జి లావణ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టీ అడామ్స్, కోర్టు ఏవో బోజనపల్లి రవి, ఏసీపీ రఘు, సీఐలు కిరణ్, వెంకటేశ్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**931 కేసులు పరిష్కారం**

మధిర, జూన్ 8 : మధిర కోర్టులో శనివారం నిర్వహించిన మెగాలోక్ అదాలత్‌లో 931 కేసులు పరిష్కారమయ్యాయని ప్రధాన న్యాయమూర్తి టీ.కార్తీక్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు ఎక్సైజ్ శాఖకు సంబంధించి 176 కేసులు పరిష్కారం కాగా రూ.1,06,370 జరిమానా విధించినట్లు తెలిపారు. అదేవిధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జీ కోర్టులో 76 కేసులు పరిష్కారం కాగా రూ.1,02,100 జరిమానా విధించినట్లు తెలిపారు. ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి కోర్టులో 681 కేసులు పరిష్కారం కాగా రూ.35,700 జరిమానా విధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ఎం.అబ్రహం, కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్.నాగలక్ష్మీ, జే.భద్రయ్య, బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు వాసిశెట్టి కోటేశ్వరరావు, చింతల గోపాల్, ఎన్.జనార్ధన్‌రావు, పల్లబోతుల కృష్ణారావు, టీ.వెంకట్రావు, కే.విజయ్‌కుమార్, ఎం.సతీశ్, జే.రమేశ్, శ్రీనివాస్‌తో పాటు, సంబంధిత ఎక్సైజ్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రామోజీరావు మృతి పట్ల సంతాపం

రామోజీ భౌతికకాయం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ దంపతులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర, పెనుబల్లిలో అఖిలపక్ష నాయకులు

ఖమ్మం, జూన్ 8 : ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్, పద్మవిభూషణ్ చెరుకూరి రామోజీరావు మృతి పట్ల పలువురు జిల్లా ప్రముఖులు శనివారం సంతాపం తెలిపి నివాళి అర్పించారు. నమ్మిన విలువలు, సిద్ధాంతం కోసం మీడియా ప్రపంచంలో రామోజీరావు సాగించిన ప్రయాణం అసామాన్యమైందని ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమాజంలో చైతన్యం తీసుకొచ్చిన నిత్య కృషివలుడని తెలిపారు. అక్షర యోధుడిగానే కాకుండా సినీనిర్మాతగా, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సినీ స్టూడియా నిర్మాణం, వాణిజ్యవేత్తగా ఆయన సాధించిన విజయాలు అందరికీ స్ఫూర్తినీయమని కొనియాడారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నిరంతర శ్రమ, కార్యదీక్ష, నిబద్ధత, క్రమశిక్షణకు రామోజీరావు నిలువెత్తు నిదర్శనమని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్‌ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తన సతీమణి వసంతలక్ష్మితో కలిసి రామోజీరావు భౌతికకాయాన్ని హైదరాబాద్‌లో సందర్శించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ తెలుగువాడి సత్తాను యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన రామోజీరావు చిరస్మరణీయులన్నారు. పత్రిక, టీవీ, సినిమా తదితర రంగాల్లో ఆయన సాధించిన విజయాలు యావత్ తెలుగుజాతికి గర్వకారణమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. నివాళి అర్పించిన వారిలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ ఉన్నారు.

**పెనుబల్లిలో..**

పెనుబల్లి, జూన్ 8: రామోజీరావు మృతిపట్ల వీఎం బంజర రింగ్‌సెంటర్‌లో ఆయన చిత్రపటానికి అఖిలపక్ష నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సత్తుపల్లిలో..**

సత్తుపల్లి, జూన్ 8: ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతికి సంతాపంగా శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద రామోజీరావు చిత్రపటానికి ఎమ్మెల్యే మట్టా రాగమయి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, పోటు రామారావు, మోరంపూడి పాండురంగారావు, బొంతు శ్రీనివాసరావు, దేశిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా రామోజీ మృతి పట్ల సృజన సాహితి సమైఖ్య సభ్యులు రామకృష్ణ, గట్టే వాసు, మధుసూదన్‌రాజు, నాగేశ్వరరావు, ఆడమ్స్, పిచ్చయ్యలు సంతాపం తెలిపారు.

**మధిరలో..**

మధిర, జూన్ 8 : ఈనాడు గ్రూప్ ఆఫ్ అధినేత చెరుకూరి రామోజీరావు మృతిపట్ల బీఆర్‌ఎస్ నాయకులు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లతతోపాటు టీడీపీ ఖమ్మం పార్లమెంటరీ నేత వాసిరెడ్డి రామనాథం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రావూరి శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, పల్లబోతుల వెంకటేశ్వరరావు, అరిగె శ్రీనివాసరావు, నాయకులు మొండితోక జయాకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, చిత్తారు నాగేశ్వరరావు, బంధం శ్రీనివాసరావు, కౌన్సిలర్లు తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపం వ్యక్తం చేశారు.

**ఎర్రుపాలెంలో..**

ఎర్రుపాలెం, జూన్ 8 : రామోజీరావు మృతిపట్ల బీఆర్‌ఎస్ మండల నాయకులు శనివారం సంతాపం తెలిపారు. వారి ఆత్మకు శాంతిచేకూరాలని దేవుడిని ప్రార్థించారు. నివాళులు అర్పించిన వారిలో చావా రామకృష్ణ, చావా అరుణ, జడ్పీటీసీ శీలం కవిత, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, పులి శిరీష, కిషోర్ బాబు, భాస్కర్, పలుగ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## ఎస్‌బీఐటీలో ముగిసిన పైథాన్ శిక్షణ

ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 8 : నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు గత ఐదురోజులుగా నిర్వహిస్తున్న పైథాన్ శిక్షణ శనివారం ముగిసినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ దశాబ్దంలో పైతాన్‌పై అవగాహన ఉన్నవారు రాణించగలరన్నారు. ఈ వార్షిక సంవత్సరంలో 430కిపైగా నియామకాలు కళాశాల విద్యార్థులు సాధించారన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జీ ధాత్రి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి వినతి

ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 8 : ఇంటర్ విద్యావ్యవస్థలో పనిచేస్తున్న అధ్యాపకులు, సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని టీచర్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్-475 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేశ్ వినతిపత్రం అందజేశారు. శనివారం ఎమ్మెల్సీ నగరంలోని నయాబజార్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ స్పాట్‌ని సందర్శించారు.

## 5కిలోల గంజాయి పట్టివేత

మామిళ్లగూడెం, జూన్ 8: గంజాయిని తర లిస్తున్న వ్యక్తిని ఖమ్మం ఒకటో పట్టణ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన లాలు రైటా అనే వ్యక్తి భువనేశ్వర్ నుంచి ముంబాయి వెళ్తున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చి ఖమ్మం రైల్వేస్టేషన్‌లో దిగాడు. అతడి తీరు పట్ల అనుమానం వచ్చి పోలీసులు నిందితుడి వద్ద ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేయగా ఎండు గంజాయి ఉన్న ట్లు గుర్తించారు. నిందితున్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఖమ్మం వన్ టౌన్ సీఐ ఉదయ్‌కుమార్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి 5కిలోల వరకు ఉంటుందన్నారు.

## గోడ కూలి వ్యక్తి మృతి

రఘునాథపాలెం, జూన్ 8: ఇంటి పిట్టగోడ కూలి వ్యక్తి మృతిచెందిన ఘటనపై ఖానాపురం హవేలీ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. సీఐ భానుప్రకాశ్ తెలిపిన ప్రకారం.. ఖమ్మం నగరం ఖానాపురం హవేలీ ప్రాంతానికి చెందిన చింతల అంజయ్య ఇంటి పక్కన నర్సింహారావు, వెంకటేశ్వర్లు కలిసి పొత్తులో గోడ కడుతుండగా గత నెల 5వ తేదీన గోడ కూలి అంజయ్య తలపై పడింది. తలకు తీవ్రంగా గాయమైన అంజయ్య చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. మృతుడి భార్య భూలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ భానుప్రకాశ్ తెలిపారు.

# చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి తుమ్మలకు సమస్యలను విన్నవిస్తున్న కమర్తపు మురళి

ఖమ్మం, జూన్ 8 : తెలంగాణలో ఉన్న చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి, చేనేత సహకార సంఘాల నాయకులు శనివారం హైదరాబాద్‌లో గల సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ చేనేత సహకార సంఘాల్లోని వస్త్ర నిలువలను ఖరీదు చేయాలని, ఇప్పటి వరకు ఉన్న బకాయిలను త్వరితగతిన చెల్లించాలని నేతన్న బీమా, పావలావడ్డీ, జీఎస్‌టీ బకాయిలు త్వరితగతిన చెల్లించాలని కోరారు. అంతేకాకుండా క్యాష్ క్రెడిట్, చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు మాఫీ చేయాలని, 65 సంవత్సరాల్లోపు మృతిచెందిన చేనేత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా 5 లక్షల బీమా చెల్లించాలని మంత్రి తుమ్మలను కోరారు. మంత్రి మాట్లాడుతూ చేనేత కార్మికులకు దీర్ఘకాలిక లబ్ధి చేకూర్చే పథకాల కోసం చర్యలు తీసుకుంటున్నామని, చేనేత కార్మికులకు 365 రోజులు చేతినిండా పని కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## వైరాలో జోరుగా చేపల అమ్మకాలు

మార్కెట్ వద్ద చేపలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

వైరాటౌన్, జూన్ 8: మృగశిరకార్తె సందర్భంగా వైరాలో చేపల అమ్మకాలు జోరుగా కొనసాగాయి. వైరా రిజర్వాయర్ నుంచి చేపలు పట్టకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి చేపలను తీసుకొచ్చి విక్రయించారు. మృగశిర రోజున చేపలు తినాలనే నానుడి ఉండటంతో అధిక సంఖ్యలో ఎగబడ్డారు. చేపలు తింటే మంచి ఆరోగ్యవంతంగా ఉంటారని ఏలాంటి వ్యాధులు దరిచేరవని ప్రజలు చేపలు కొనేందుకు ఆసక్తి చూపారు.

## దొంగల ముఠా అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ కరుణాకర్

కొత్తగూడెం క్రైం, జూన్ 8: వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగలను వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ముప్పారపు కరుణాకర్ శనివారం ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ నేతృత్వంలో సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుండగా ఒక కారు అనుమానాస్పదంగా కనిపించింది. కారులో ఉన్న వ్యక్తులను వెంటనే అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారించారు. వీఎం బంజర, పెనుబల్లికి చెందిన గోపి, శ్రీను చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ, చుంచుపల్లిలో నివాసం ఉంటున్నారు. వీరు వీఎం బంజరకు చెందిన ముత్తారావు, శివరాం, కోటయ్య, గద్దల శివ, లక్ష్మణరావుతో ముఠాగా ఏర్పడి వరుస దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలిందని ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ వెల్లడించారు. భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం ఇళ్ల ముందు ఉన్న ఆటోలు, బైకులు, కార్లను దొంగలించి అమ్ముకుని వచ్చిన సొమ్మును అందరూ పంచుకునేవారని తెలిపారు. కొత్తగూడేనికి చెందిన ఒక ఆటోను అమ్మేందుకు వచ్చిన వీరిని వాహన తనిఖీల్లో భాగంగా పట్టుకున్నట్లు కరుణాకర్ తెలిపారు. దొంగలపై కేసు నమోదు చేసి కోర్టులో రిమాండుకు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో కొత్తగూడెం వన్‌టౌన్ ఎస్సై రవికుమార్, హెడ్ కానిస్టేబుళ్లు గని, రామ్ దాస్, పీసీలు రాజు, ప్రసాద్, డ్రైవర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో వర్షం

వైరాటౌన్, జూన్ 8: మండలంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. వర్షం రాకతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజుల నుంచి భానుడి తాపానికి విలవిలలాడిన ప్రజలు వర్షానికి ఉపశమనం పొందారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు

**జిల్లా విద్యాశాఖ సీఎంవో రాజశేఖర్**

పందిళ్లపల్లిలో తల్లిదండ్రులతో మాట్లాడుతున్న సీఎంవో రాజశేఖర్

చింతకాని, జూన్ 8 : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులతో కూడిన విద్య అందిస్తున్నారని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రాజశేఖర్ శనివారం అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పందిళ్లపల్లి, అనంతసాగర్ గ్రామాల్లో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, ఏఏపీసీ చైర్మన్ల ఆధ్వర్యంలో విద్యార్థుల ఇండ్లకు వెళ్లి ప్రభు త్వ పాఠశాలల గొప్పతనాన్ని తల్లిదండ్రులకు వివరించారు. 'మన ఊరు-మన బడి', అమ్మ ఆదర్శపాఠశాల కార్యక్రమాలలో భాగంగా మౌలిక వసతులు మెరుగయ్యాయని, సన్నబియ్యంతో భోజనం, వారానికి మూడు గుడ్లు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, దుస్తులు అందిస్తున్నారని తెలిపారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు, సీఆర్పీలు, ఏఏపీసీ చైర్మన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మందిరాలకు తుళ్లూరి విరాళం

ఎర్రుపాలెం, జూన్ 8 : మండలంలోని జమలాపురంలో నూతనంగా నిర్మిస్తున్న దైవమందిరాలకు ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, జమలాపురం గ్రామవాసి తుళ్లూరి కోటేశ్వరరావు, నిర్మలకుమారి దంపతులు శనివారం విరాళాన్ని అందజేశారు. జమలాపురంలో నూతనంగా నిర్మిస్తున్న సీఎస్ఐ చర్చి నిర్మాణానికి రూ.10 లక్షల విలువైన ఐరన్, సిమెంట్, గ్రావెల్ మెటీరియల్‌ను అందజేశారు. ఎస్టీ కాలనీలో బంజారాల ఆరాధ్యదైవం సంత్‌సేవాలాల్ మహారాజ్ మందిర నిర్మాణానికి రూ.5 లక్షలు నగదును ఆలయ కమిటీకి అందజేశారు. తండాలో సేవాలాల్ కోలాట నృత్య సమాజానికి కోలాట దుస్తులను వితరణ చేశారు. కార్యక్రమంలో పలుపార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలుచేయాలి

కూలీలతో మాట్లాడుతున్న ఎర్రా శ్రీనివాసరావు

తిరుమలాయపాలెం, జూన్ 8 : ఉపాధిహామీ పథకాన్ని సమర్థవంతంగా అమలుచేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు ఎర్రా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఈ నెల 10న జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ శనివారం తిరుమలాయపాలెం ఉపాధిహామీ క్షేత్రాల వద్ద ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కొమ్ము శ్రీను, నెర్సుల వెంకటేశ్, కొమ్ము వెంకన్న, బొజ్జ ముత్తయ్య, కొమ్ము నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## వేపకుంట్లలో బడిబాట

వేపకుంట్లలో జరిగిన బడిబాట ర్యాలీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

రఘునాథపాలెం, జూన్ 8: బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని వేపకుంట్ల ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం నాగేశ్వరరావు తల్లిదండ్రులకు సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు సర్వర్‌మియా, అంగన్‌వాడీ టీచర్లు సుమలత, నాగమణి, ప్రమీల, గ్రామదీపికలు లలిత, గ్రామ పెద్దలు వెంకటేశ్వర్లు, శ్రీను, రమాదేవి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల నియంత్రణ కోసం సంతకాల సేకరణ

సంతకాలు సేకరిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

వైరాటౌన్, జూన్ 8: ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం అమలు చేయాలని ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శనివారం సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దుక్కులు దున్ని సిద్ధం చేస్తున్న రైతులు


దుక్కులు దున్ని పొలాలన్ని సిద్ధం చేసిన రైతులు

పెనుబల్లి, జూన్ 8: ఈ ఏడాది వర్షాకాల సీజన్ ముందుగా ప్రారంభం కావడంతో రైతులు దుక్కులు దున్ని పొలాలను సిద్ధం చేశారు. మండలంలో చిదురు మొదురు ఓ మోస్తరు వర్షాలు కురుస్తుండడంతో రైతులు పొలం పనుల్లో బిజీబిజీగా మారారు. ఈ ఏడాది ఎక్కువమంది రైతులు పత్తిని అధిక సంఖ్యలో సాగు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ఏడాదైనా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని దేవుడిని వేడుకుంటున్నారు.

## రైతులందరి క్షేమం కోసం దీక్ష

భద్రాచలం, జూన్ 8 : నృసింహ సేవా వాహిని వ్యవస్థాపకులు, అహోబిల మఠం అర్చకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి రైతులు క్షేమంగా ఉండాలని దీక్ష చేపట్టారు. అందులో భాగంగా మృగశిర కార్తె రోజున పలు దివ్యక్షేత్రాల నుంచి మట్టి సేకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, రైతులకు ఏరువాక పౌర్ణమి రోజు అందించి వారికి పంటలు పండాలని ఆశీర్వదించి పంపుతున్నారు. ఈ సందర్భం గా కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. ఈ ఏడాది రైతులకు ఈ దివ్య ప్రసాదాన్ని అందించాలని అనుకున్నామన్నారు. రైతులందరూ తమ కుటుంబాలతో సుభిక్షంగా ఉండాలనే సత్సంకల్పంతో, రైతు కు మంచి రోజులు రావాలని, రైతే రాజు అన్న నినాదం నిజం కావాలని మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. శ్రీధర్ శర్మ అర్చకులు, నృసింహ సేవా వాహిని సభ్యులు పాల్గొన్నారు.